## జె.సి ప్రభాకర్‌రెడ్డి అంటేనే అభివృద్ధి
**- బెల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటూరి చంద్రశేఖర్**

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త


జె.సి ప్రభాకర్‌రెడ్డితో ఏటూరి చంద్రశేఖర్

జె.సి ప్రభాకర్‌రెడ్డి అంటేనే అభివృద్ధికి నిదర్శన మని ఆయన పిలుపు మేరకు తాను కూడా అభివృద్ధిలో పాలుపంచుకోవడం సంతోషంగా వుందని బెల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటూరి చంద్రశేఖర్ పేర్కొన్నారు. తాడిపత్రిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద తాడిపత్రికి చిహ్నంగా ధ్యాన శివుని విగ్రహాన్ని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ధ్యాన శివుడి విగ్రహం చుట్టూ రంగురంగుల లైట్లు ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన లైట్లను జె.సి ప్రభాకర్‌రెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు. తాడిపత్రికి చెందిన బెల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటూరి చంద్రశేఖర్ ధ్యాన శివుడి విగ్రహం చుట్టూ స్టీల్ రైలింగ్‌తో పాటు విద్యుత్ దీపాల ఏర్పాటుకు సహకరించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని తాడిపత్రి పట్టణానికి చెందిన ఏటూరి చంద్రశేఖర్ టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి రవీంద్రారెడ్డి, మైత్రేయ మల్లికార్జునరెడ్డి, రఘు, కిరణ్, మహేష్, ఇలియాజ్ పాల్గొన్నారు.

## జె.సిని కలిసిన హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్



జె.సి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన కాకర్ల సరస్వతి, సభ్యులు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దీపావళి పండుగను పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి, సంస్థ సభ్యులు సోమవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా కలిశారు. ఇందులో భాగంగా తమ సంస్థ చేస్తున్నటువంటి వివిధ కార్యక్రమాలను ఆయన పరిశీలించడం జరిగిందని, సంస్థకు తనవంతు సహకారంనఅందిస్తానని మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడుతూ ముందుకెళ్లాలని తన వంతు సహాయాన్ని అందిస్తానని, తమ సంస్థకు కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తామని జె.సి ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్బంగా సంస్థ తరపున కాకర్ల సరస్వతితో పాటు సభ్యులు జె.సి ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## సామాజిక బాధ్యతగా సాయమందించమని చెప్పండి..!


తహసీల్దార్‌కు వినతిపత్రమిస్తున్న గ్రామస్థులు

యాడికి(తాడిపత్రి),అక్టోబరు 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని రాయలచెరువు చెరువులో విద్యుత్తు టవర్‌లను ఏర్పాటు చేస్తున్న పవర్‌గ్రిడ్ సంస్థ తమ సామాజిక బాధ్యతగా ఆలయ అభివృద్ధికి సాయమందించేలా సహకరించమని రాయలచెరువు గ్రామస్థులు మంగళవారం తహసీల్దార్ ప్రతాపరెడ్డిని కోరారు. రాయలచెరువు చెరువును నిర్మించిన నాటి కాలంలోనే గ్రామంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాన్ని కూడా నిర్మించారని, ప్రస్తుతం సదరు ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడుతున్నందున తమ వంతు బాధ్యతగా పవర్ గ్రిడ్ కంపెనీ నుంచి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం పవర్ గ్రిడ్ సంస్థ రైతుల పొలాల్లో టవర్‌లు నిర్మిస్తే లక్షలాది రూపాయలు పరిహారంగా చెల్లిస్తోందని, ఆ లెక్కన రాయలచెరువు సంపదగా భావించే చెరువులో టవర్‌లు నిర్మిస్తున్నందున కార్పోరేట్ సామాజిక బాధ్యత(సీఎస్‌ఆర్) కింద ఆలయ అభివృద్ధికి సాయమందించేలా చూడాలని గ్రామస్థులు చేపట్టిన సంతకాల సేకరణ పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు రాజ శేఖర్, శివప్రసాద్, శోభన్‌బాబు, రామానాయుడు, రంగనాథ్ పాల్గొన్నారు.

## చిన్నారుల మధ్య దీపావళి వేడుకల్లో సిఐ, ఎస్ఐ

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త


అనాధాశ్రమంలోని వారికి టపాసులు అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని నందలపాడు శివారులో ఉన్న విశ్వహిందూ పరిషత్ సౌభాగ్య సింధు అనాథ శరణాలయంలోని చిన్నారుల నడుమ పట్టణ సిఐ ఆరోహన రావు, ఎస్ఐ గౌస్‌బాషలు దీపావళి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు చిన్నారులకు టపాసులు అందచేసి మిఠాయిలు పంచిపెట్టి దీపావళి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ


ఆటో డ్రైవర్లకు దుస్తులు అందచేస్తున్న విఆర్ రామిరెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దీపావళి పండుగ సందర్బంగా తాడిపత్రి పట్టణంలో వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి సోమవారం దాదాపు 250 మంది ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లకు ఉచితంగా లైసెన్సులు కూడా ఇప్పిస్తామన్నారు. గతంలో కూడా తాడిపత్రి, గుంతకల్లు నియోజకవర్గాల్లో కూడా డౌన్ పేమెంట్ కట్టి 450 ఆటోలకు పైగా డ్రైవర్లకు ఆటోలను పంపిణీ చేశామన్నారు. ఈ సందర్బంగా ఆయన పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియచేశారు.

## శ్రీకాళికాదేవి ఆలయంలో హోమాలు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం శ్రీలక్ష్మీ గణపతి హోమం, శ్రీదుర్గా హోమాన్ని ఆలయ అర్చకులు వీరబ్రహ్మం ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చనలు, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థికసాయం


ఆర్థికనసాయం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలోని వేణుగోపాల్‌నగర్‌లో నివాసం వుంటున్న నిరుపేద ఆర్య వైశ్య కుటుంబానికి చెందిన కిరణ్‌కుమార్, కృష్ణకుమారి దంపతుల కుమారుడు 11 సంవత్సరాల చిన్నికృష్ణ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. కుమారుని చికిత్స కోసం తమ వద్ద ఆర్థిక స్తోమత లేక తాడిపత్రి పట్టణానికి చెందిన ఉద్యోగ ఉపాధ్యాయ సమాజిక సేవా సంస్థను ఆశ్రయించారు. స్పందించిన వారు బాలుని వైద్య ఖర్చుల నిమిత్తం సేవా సంస్థ తరుపున మంగళవారం తాడిపత్రి పట్టణంలోని వివేకానంద పాఠశాలలోనబాలుని తండ్రి కిరణ్‌కుమార్‌కు 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు, వ్యవస్థాపకులు నారబోయిన శంకర్, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు గుర్రప్ప, ట్రెజరర్ శ్రీరంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కుమారస్వామి, నాగభూషణరావు, చంద్రశేఖర్, కమిటీ సభ్యులు పెద్దయ్య, హరినారాయణ, మురళీధర్‌గుప్తా, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ


సంతకాల సేకరణ చేడుతున్న దృశ్యం

పుట్లూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మండలంలోని జంగంరెడ్డిపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. వైసిపి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు వైసిపి పుట్లూరు మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి, గ్రామసర్పంచు పొన్నపాటి రామాంజనరెడ్డి నాయకత్వంలో రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు, వార్డు మెంబర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు ఓబులేసుకోనలో స్వాతినక్షత్రం పూజలు

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం స్వాతినక్షత్రం పూజలు ఘనంగా నిర్వహించన్నారు. స్వామి వారి జన్మనక్ష త్రం స్వాతి నక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామి వారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమంజనసేవ, తోమాలసేవ, సహస్రనామార్చానసేవ, మహానివేదన శాత్తుమొర్రై, మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగము, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం, ప్రాకారోత్సవం, తదితర పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## యూట్యూబర్ హర్ష సాయి ఫౌండేషన్ పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

నల్లచెరువు అక్టోబర్: 21 ప్రభాతవార్త



సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోయిన బయప్ప

నల్లచెరువు మండలానికి చెందిన ఓ యువకుడు మోసపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది బాధితుడు తెలిపిన వివరాలు మేరకు శ్రీ సత్య సాయి జిల్లా నల్లచెరువు మండల పరిధిలోని తలమర్ల వాండ్లపల్లి గ్రామపంచాయతీలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు బయప్ప తన నానమ్మ వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం కోసం యూట్యూబ్లో పోస్ట్ చేశాడు ఇదే అదనంగా తీసుకున్న సైబర్ నేరగాళ్లు యూట్యూబర్ హర్ష సాయి ఫౌండేషన్ పేరుతో ఆర్థిక సహాయం అందజేస్తామని యువకుడికి నమ్మబలికారు అయితే మొదట తన ఖాతాలో 50, వేలు 60, వేలు నగదు ఉన్నట్లు తమకు స్క్రీన్ చాట్ తీసి యూట్యూబ్కు కు పంపితే మీ నానమ్మ వైద్య కోసం అయ్యే ఖర్చు 3.5 లక్షలు మొత్తం చెల్లిస్తామని మాయ మాటలతో నమ్మబలికి యువకుడు నుంచి విడతల వారీగా 1.86 లక్షలు వేయించుకున్నారు యువకుడు తన నానమ్మ వైద్యుల ఖర్చులకోసం తమ డబ్బు అడుగుగా చాలా వాణి నంబర్లు పనిచేయలేదు అని వాపోయారు పదేపదే ఫోన్ చేయడంతో ఫోన్ కాల్ ఎత్తి న హర్ష సాయి ఫౌండేషన్ సిబ్బంది డబ్బులు అడిగితే చంపేస్తామని బెదిరించారని వాపోయారు మోసపోయిన విషయం తెలుసుకున్న యువకుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఆన్లైన్లో ఫిర్యాదు చేసిన యువకుడు భయప దీంతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించారు.

## ఘనంగా సరణ్య రెడ్డి పుట్టినరోజు వేడుకలు


కేజీబీవీ ఉపాధ్యాయురాలు మధ్య జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న చిన్నారి

నల్లచెరువు అక్టోబర్: 21, ప్రభాత వార్త

మండల కేంద్రానికి చెందిన దాదెం శరణ్య రెడ్డి పుట్టినరోజు వేడుకలు వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మొదటగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారి దాదెం శరణ్య రెడ్డి పుట్టినరోజు సందర్బంగా మండల కేంద్రంలోని కస్తూరిబాయి పాఠశాల యందు విద్యార్థినీయులకు మధ్య జన్మదిన వేడుకలు జరుపుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు బ్రెడ్ పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ చిన్నారి దాదెం శరణ్య రెడ్డి కి భగవంతుని ఆశీస్సులు నిరంతరం ఉండాలని ఆశీర్వదించారు.

## అవగాహనతోనే సురక్షిత సమాజం
**- ఎస్ఐ ప్రదీప్‌రాజ్**

అమడగూరు. అక్టోబర్ 21 ప్రభాతవార్త


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రదీప్‌రాజ్

అవగాహనతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఎస్ఐ ప్రదీప్‌రాజ్ పేర్కొన్నారు. మండలంలోని గుండువారిపల్లి గ్రామంలో ఆయన పర్యటిస్తూ గ్రామ ప్రజలతో మమేక మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సురక్షిత వాతావరణం నెలకొల్పడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రత, సైబర్ మోసాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, బాలల రక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా యువతకు సైబర్ క్రైమ్, సోషల్ మీడియా వాడకం, ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళలు, పిల్లలు భయపడకుండా ఫిర్యాదులు చేయవచ్చని, 100, 112, 181 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. గృహహింస, పబ్లిక్ న్యూసెన్స్ వంటి సంఘటనలను నిరోధించడంలో గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాల సహకారం అవసరమని వివరించారు. అంతేకాక ప్రజల సహకారం లేకుండా పోలీసింగ్ పూర్తి కాదని పేర్కొంటూ, గ్రామంలో నేర నివారణ, శాంతి భద్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పోలీసులతో కలిసి నేర రహిత, అవగాహన గల, సురక్షిత సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## వృద్ధులకు నిత్యాన్నదానం


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు

అమడగూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం వద్ద వృద్ధులకు కర్ణాటక ఉత్తరహళ్లి బిజెపి ఎమ్మెల్యే కృష్ణప్ప నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక పూట భోజనం పెట్టేకే ఇబ్బంది పడే రోజుల్లో బిజెపి ఎమ్మెల్యే కృష్ణప్ప దాదాపు 10 సంవత్సరాల నుండి అమడుగూరులోని దాదాపు 100 మంది వృద్ధులకు ఉదయం రాత్రికి భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ సందర్బంగా వృద్ధులు ఎమ్మెల్యేకు అమ్మవారి దీవెనెలు ఎల్లప్పుడూ వుండాలని ఆయనను ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సప్లయర్ రమేష్, కాటం అంజినేయులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ గోపి


వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ గోపి

తనకల్లు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

తనకల్లు పరిధిలోని బిటి క్రాస్, 42 నేషనల్ హైవే వద్ద ఎస్ఐ గోపి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనాలకు సంబంధించి ఆర్‌సి, లైసెన్స్‌లు, బీమా, తదితర వాటిని పరిశీలించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వాహనదారులపై తగిన చర్యలు తీసుకున్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి, రహదారిపై సురక్షితంగా ప్రయాణించాలని ఆయన తెలియచేశారు.

## వాలీబాల్ పోటీల్లో మండల విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన
**- అండర్ 17 జిల్లా స్థాయి పోటీలకు అర్హత**


జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని ఓడిసి, గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం కొత్తచెరువులో జరిగిన అండర్ 17 వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పీడి గోపినాథ్, జనార్ధన్‌లు తెలియచేశారు. ఓడిసి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన శరత్‌కుమార్, గౌనిపల్లి పాఠశాలకు చెందిన సాయిదర్శని, చైతన్యలు ఈ నెల 22న అనంతపురంలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోటీలకు ఎంపికయిన విద్యార్థులు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలియచేశారు. జిల్లా స్థాయి అత్యుత్తు ప్రదర్శన కనబరిచి మోమెంటో కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

## పండగపూట విషాదం జెసిబి ఢీకొని ఇద్దరు మృతి

ముదిగుబ్బ, అక్టోబర్ 20, ప్రభాతవార్త


మృతి చెందిన వ్యక్తి

దీపావళి పండగ రోజున ఓ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మండల పరిధిలోని గుంజేపల్లి చెరువు సమీపాన ఎదురుగా వస్తున్న జెసిబి ని ఢీకొనడంతో కృష్ణాపురం గ్రామానికి చెందిన శేషు. కృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. వీరిద్దరూ మరుగుపల్లి నుండి పనులు ముగించుకొని తన స్వగ్రామానికి బైకుపైవెళ్తుండగా ఎదురుగా వేగంగా వచ్చిన జెసిబి ప్రమాదానికి కారణమైంది. ఈ దుర్ఘటనలో శేషు కృష్ణ తీవ్ర గాయాలై అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పండగ పూట తమ కుటుంబాలతో సంతోషంగా గడపాల్సిన రెండు కుటుంబాలు విషాదఛాయల్లో చిక్కుకున్నాయి మృతి చెందిన ఇద్దరు కృష్ణాపురం గ్రామంలో అందరికీ సహకారం అందించే వాళ్ళని ఇలాంటి వ్యక్తులు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం గ్రామంలో ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది. సంఘటన స్థలానికి ముదిగుబ్బ అర్బన్ సీఐ శివరాముడు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అండర్-17 వాలీబాల్ పోటీలు ప్రారంభం


వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

కదిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కదిరి రూరకల్ మండలంలోని ఎర్రదొడ్డి సమీపంలో ఉన్న బ్లూమూన్ పాఠశాల ఆవరణంలో మంగళవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి అనంతపురం జిల్లా అండర్-17 బాలబాలికల వాలీబాల్ పోటీలను కదిరి డివిజన్ కోఆర్డినేటర్ లాస్కర్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో ఏడు మండలాలకు సంబంధించిన ఏడు టీంలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్‌పికుంట మండలంపై అమడగూరు మండల బాలుర జట్టు విజయం సాధించగా, బాలికల జట్టు విభాగంలో కదిరి మండలంపై తలుపుల మండలం విజయం సాధించగా డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు నేడు (బుధవారం) ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వాలీబాల్ సెలక్షన్స్ గేమ్స్ జరుగుతుందన్నారు. ఉత్తమ ప్రతిభ క నబర్చిన విద్యార్థులకు బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ కార్యదర్శి సుహాసిని, పిడిలు హరి, సందీప్, శంకర్‌నాయక్, రవీంద్రనాయక్, రఫి, ఆనంద్‌రెడ్డి, రాంబాబు, సాయికృష్ణలు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల తనిఖీ


టపాసుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సిఐ

అమడగూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అమడుగూరు మండలంలో ఏర్పాటు చేసిన రెండు బాణసంచా దుకాణాలను నల్లమాడ సిఐ నరేంద్రరెడ్డి, అమడగూరు ఎస్ఐ ప్రదీప్‌రాజ్ తనిఖీ చేశారు. అనంతరం దుకాణాల యజమానులతో సిఐ మాట్లాడుతూ పటాసులు అమ్మేటప్పుడు వినియోగదారులకు సరైన ధరలకు అమ్మాలని అధిక ధరలతో అమ్మితే చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా దుకాణాల వద్ద నీటితో నింపిన డ్రమ్ములు, ఫైర్ ఎక్యుప్‌మెంట్ పరికరాలను వినియోగించుకుంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. చిన్నారులకు పెద్ద శబ్దం వచ్చే టపాసులు విక్రయించరాదన్నారు. చిన్నారులు వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో టపాసులు కాల్చుకోవాలని సిఐ తెలిపారు.

## విద్య ద్వారా మానవ విలువలు ప్రోత్సహిస్తున్న వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్



శ్రీ వాసవి విద్యాలయంలో వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న అతిథులు

బళ్లారి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త):

నగరంలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా విద్య సేవలు, సాంస్కృతిక సేవలను మరియు మానవ విలువలను ప్రోత్సహించే సంస్థ అని కె.బి. సంజు ప్రసాద్ అభిప్రాయపడ్డారు. నగరంలోని శ్రీ వాసవి విద్యాలయంలో జరిగిన శ్రీ వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ 43వ వార్షికోత్సవం మరియు దీపావళి వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు జితేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా పాఠశాల నాణ్యమైన విద్యను, క్రమశిక్షణా సంస్కృతిని, విద్యార్థులను సామాజిక బాధ్యతతో తీర్చిదిద్దడం చాలా ప్రశంసనీయమని అన్నారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇంద్రజ"శ్రీ వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ వార్షికోత్సవ దినోత్సవ ప్రాముఖ్యత" అనే అంశంపై ప్రసంగించారు. ట్రస్ట్ యొక్క ప్రారంభం, ఉద్దేశ్యం మరియు మార్గదర్శక సూత్రాలు "సేవే ధర్మం" అనే సందేశం అని, విద్య యొక్క వెలుగుతో సమాజంలోని చీకటిని తొలగించే సంస్థ మాది అని అన్నారు. ఈ సందర్భంలో పాఠశాల విద్యార్థులచే సంగీత, నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు హాజరైన అతిథుల్ని, తల్లిదండ్రుల ఆకట్టుకున్నాయి. శ్రీ వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షుడు విట్ట కృష్ణకుమార్, మాజీ అధ్యక్షుడు అగడి గవిసిద్దేశ్వర్ ప్రసాద్, అతిథులు కెబి సంజీవ్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు జితేంద్ర ప్రసాద్, కార్యదర్శి పిఎన్ సురేష్, కోశాధికారి బింగి సురేష్, ప్రత్యేక ఆహ్వానితులు రామదుర్గం సురేష్, ప్రధానోపాధ్యాయుడు వీరేష్ యు, సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు మరియు బోధనేతర సిబ్బందిని దీపావళి బహుమతులుగా దుస్తులతో సత్కరించారు. కార్యక్రమం ముగింపులో, శ్రీ వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## దేశ రక్షణ కోసం విధి నిర్వహణలో మరణించిన వారి సేవలను గౌరవిద్దాం: డిసి నాగేంద్ర ప్రసాద్.కె


పోలీసు అమరవీరుల దినోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న బళ్లారి డిసి నాగేంద్రప్రసాద్

బళ్లారి, అక్టోబర్ 21 (ప్రభాత వార్త):

దేశ రక్షణ కోసం, ప్రజల శాంతి కోసం విధి నిర్వహణలో మరణించిన పోలీసుల అమరవీరులను మనం గౌరవించాలని డిప్యూటీ కమిషనర్ నాగేంద్ర ప్రసాద్.కె అన్నారు. మంగళవారం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్ర, కేంద్ర, పారామిలిటరీ దళాలు దేశ అంతర్గత భద్రత కోసం విధి నిర్వహణలో మరణించిన వారి సేవకు యూనిఫాంల ద్వారా నివాళులర్పించాలని ఆయన గుర్తు చేశారు. బళ్లారి జోన్ పోలీస్ ఐజిపి వర్తిక కటియార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. ఈ రోజును పోలీసు సంస్మరణ దినోత్సవం అని కూడా పిలుస్తారు. 1958లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్‌లో చైనా సైనికులతో జరిగిన వార్ లో వీరమరణం పొందిన 10 మంది పోలీసు అధికారులను గౌరవించేందుకు 1960 అక్టోబర్ 21న, ధైర్యవంతులైన పోలీసుల త్యాగాన్ని గౌరవించేందుకు పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు ఆమె అన్నారు. పోలీసుల త్యాగంలో, జాతీయ భద్రత, సమగ్రతను కాపాడుకోవడంలో అందరూ చేతులు కలపాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శోభారాణి వి.జె. అన్నారు. దేశంలో 191 మంది పోలీసులు, కర్ణాటకలో 8 మంది పోలీసులు అమరులయ్యారని వీరమరణం పొందిన పోలీసు కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ముందుగా, ఆర్‌పిఎఫ్ కమాండర్ సికింద్ర పోలీసు దళాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తరువాత, ప్రముఖులు అమరవీరులకు పుష్పగుచ్ఛాలు అర్పించారు. అనంతరం జెండాను సగం ఎత్తులో ఎగురవేశారు. ఏఎస్పీలు కె.పి. ఈ క రవికుమార్, ఎస్. నవీన్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 21-10-2025 PM 10:14 Page 1



## పేరుకే 24 గంటల ఆసుపత్రి పని చేసేది 10 గంటలే......?

**ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్న వైద్య సిబ్బంది**
**అత్యవసర చికిత్స పొందాలంటే ఉరవకొండకు వెళ్లాల్సిందే**

**వజ్రకరూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త**



సిబ్బంది కోసం ఎదురుచూస్తున్న గాయపడ్డ బాలుడు

మండలంలోని గడే హోతురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల పాటు సేవలు అందించాల్సి ఉన్న అక్కడి సిబ్బంది మాత్రం పది గంటలే విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు . చిన్నపాటిఅత్యవసర చికిత్స పొందాలన్నా ఉరవకొండ పట్టణానికి వెళ్లాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గ్రామానికి చెందిన తేజశ్వర్ అనే బాలుడు ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు తీవ్రగాయంఅయింది. రక్తస్రావం ఆగకపోవడంతో చికిత్స నిమిత్తం ఉదయంఎనిమిది గంటల ప్రాంతంలో ఆస్పత్రికి వెళ్లారు. అయితే సిబ్బంది ఎవరూ లేకపోవడం ఆసుపత్రి మూసి ఉండడాన్ని చూసిషాక్‌కుగురయ్యారు. సిబ్బందికిఫోన్లో సంప్రదించగా అందు బాటులోకి రాలేదని బాలుడితండ్రి పరమేష్‌అన్నారు. గత ప్రభుత్వంలో 24 గంటలుపాటు ప్రజలకు సేవలుఅందించేలా చర్యలుచేపడితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇక్కడ పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది స్థానిక నేతలసహకారంతో ఇష్టానుసారంగా విధులుకు హాజరవుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఒకవేళ ఎవరినైనా గట్టిగా ప్రశ్నిస్తే నాయకులు ఫోన్లు చేయించి ఒత్తిడి తెస్తున్నారన్నారు. సిబ్బంది రాజకీయాలకు దూరంగాఉండి ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించేలా జిల్లా అధికారులు చర్యలుచేపట్టాలని కోరారు. సదురు విషయంపై వైద్యుడు మారుతిని వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## 39 రోజుల్లో ఓటమి - కేతిరెడ్డిపై ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం

**ప్రజలు రాజకీయ సమాధికట్టేందుకు సిద్ధం కేతిరెడ్డిపై బీజేపీ ఆగ్రహం**

**ధర్మవరంటౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నీ బెదిరింపులు, దౌర్జన్యాలు అక్రమాలకు చెక్ పెట్టాలనే ప్రజలు గత ఎన్నికలలో గుణపాఠం చెప్పారు...ఇప్పుడు 3.0 అంటూ బెదిరింపులకు గురిచేస్తున్నావ్ ప్రజలు రాజకీయ సమాదికట్టేందుకు సిద్ధంగా ఉన్నారంటూ మాజీఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై బీజేపీనాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలోబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరుచంద్ర, తాడిమరి మండలఅధ్యక్షులు రామ్మోహన్, పోతుకుంటరాజు, న్యాయవాదిచంద్రమోళి, ముత్యాల గౌడ్, భక్తవత్సల నాయుడు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ 3.0 అంటూ తననుఓడించిన ప్రజలపై అధికారం తీర్చుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నారన్నారు. అయితే మీఅవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలను చూసినప్రజలు మిమ్మలను 2.0కే పరిమితంచేసి రాజకీయ సమాధి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌నే కాకుండా అటు పార్టీపరంగా, రాజకీయ పరంగా గుర్తింపు ఉన్న మంత్రిసత్యకుమార్ యాదవ్ సత్య అంటూ సంబోధించడం నీరాజకీయ అవివేకానికి నిదర్శనమన్నారు.39 రోజుల్లోనే ఈ ప్రాంతానికి వచ్చి పరిచయంలేని సత్యకుమార్ నీపై పోటీచేసి గెలవడం జరిగిందన్నారు. గుడ్‌మార్నింగ్‌పేరుతో ఎన్ని అక్రమాలకు పాల్పడలేదా అని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేసి అభిమానం పొందాలి కానీ నీలాగాఓడించిన ప్రజలపై ప్రతీకరంతీసుకోవడానికి మూడోసారి గెలుస్తానని పేర్కొనడం మీఅహంకారానికి ఇంతకంటే నిదర్శనం ఏముందన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరంలో అందులోనూ మీకు భవిష్యత్తు లేదని విషయాన్ని నిర్ధారించుకున్న మీ పార్టీ వారే ధర్మవరం వైసీపీ టికెట్ కోసం ఇప్పటికే పావులు కదుపుతున్నారు విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బీసీలపై చిన్నచూపు చూడడమే కేతిరెడ్డి నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. తన పక్కన బీసీలు కూర్చుంటే అవమానకరంగా భావించే కేతిరెడ్డికి మాట్లాడే హక్కు లేదన్నారు. మంత్రి సత్యకుమార్‌యాదవ్ అవినీతికి తావు లేకుండా ధర్మవరాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని వారు పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి ధర్మవరం అభివృద్ధికి మంత్రి కృషి చేస్తుంటే వాటిని ఓర్వలేక వైసిపి విమర్శలకు దిగడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగితనం తగ్గించడం కోసం పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలను సైతం తీసుకొచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తున్న ఘనత సత్యకుమార్ దేనన్నారు. అభివృద్ధి చేస్తున్న మంత్రికి అండగా నిలవాల్సింది పోయి విమర్శలు చేయడం వైసిపి దిగజారుడు విధానానికి నిదర్శనమన్నారు. వైసిపి కల్తీ మద్యం తయారు చేయించి వాటిని కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి ప్రయత్నించడం మీ అధికార ఆకాంక్షకు నిదర్శనమన్నారు.

## మృతులకుటుంబాలకు ఆర్థిక సాయం

**ధర్మవరంటౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త**



మృతుల కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న తోటిఉద్యోగులు

సమగ్రశిక్ష సంస్థలో డేటా ఆపరేటర్‌గా పనిచేస్తున్న వివిద కారణాలతోమృతిచెందిన ఇద్దరు మృతుల కుటుంబ సభ్యులకు సహచర ఉద్యోగులు చేయూత అందించారు. నల్లమాడ ఎమ్మార్సీ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బషీర్, మోహన్ రెడ్డిలు వివిధ కారణాలతో మృతిచెందారు. దీంతో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తోటి ఉద్యోగులంతా కలిసి విరాళాలు సేకరించగా వచ్చిన రూ.88వేల మొత్తాన్ని మంగళవారం మృతుల కుటుంబసభ్యులకు అందజేశారు. మృతుల కుటుంబసభ్యులకు అండగా ఉంటామని మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డేటా ఎంట్రీ ఆపరేటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విజయ్ శంకర్ రెడ్డి, సత్యసాయిజిల్లా అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, ప్రధానకార్యదర్శులు శీనప్ప, నరసింహమూర్తి, కోశాధికారి శ్రీనివాసకిరణ్ ఓబిరెడ్డిలుపాల్గొన్నారు.

## త్వరితగతిన ఈ పంట నమోదును పూర్తి చేసుకోండి

**బత్తలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



వరి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ లక్ష్మానాయక్

రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటకు ఈ క్రాప్ బుకింగ్ ను త్వరితగతిన చేసుకోవాలని ధర్మవరం ఏడిఏ లక్ష్మనాయక్ రైతులకు సూచించారు. మంగళవారం ఆయనఆయన మాల్యవంతం గ్రామంలో ఈ పంట నమోదును తనిఖీ చేశారు. అక్టోబర్ 25 లోగా ఈ పంట నమోదును పూర్తి చేయాలని రైతు సేవ కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. త్వరగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. అనంతరం మాల్యవంతం గ్రామంలోని వెంకట నారాయణ సాగు చేసిన వరి పొలాన్ని సందర్శించి పంటకు అగ్గితెగులు సోకిందని , దీని నివారణ కు కార్బెండజోమ్ కాసీ, ట్రై సైక్లోజోల్ 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.అలాగే నల్లి అక్కడకడ ఆశించిందని, దీని నివారణకు వేటబుల్ సల్ఫర్ 3 గ్రాములు లీటరు నీటికి లేదా ప్రొఫెనోఫోస్ 2 మిల్లీలీటర్లను, లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది గీతాంజలి , నాగజ్యోతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మడకశిర టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త**



26 మంది లబ్ధిదారులకు 7, 31, 622 రూ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుల ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కోటలో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మడకశిర .నియోజకవర్గానికి చెందిన 26 మందికి రూ.7, 31, 622 రూపాయలు మంజూరు కావడంతో పేదలకు అందజేశారు. పేదలకు సీఎం సహాయనిధి ఎంతో దోహదం చేస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర నియోజకవర్గాన్ని దత్తత తీసుకోండి

**ధర్మస్థలం పీఠాధిపతులకు విన్నవించిన మాజీ ఎమ్మెల్సీ**

**అమరాపురం అక్టోబర్ 21 ప్రభాతవార్త**



పీఠాధిపతులను కలసిన మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

మడకశిర నియోజకవర్గాన్ని ధర్మస్థల శ్రీ మంజునాథ స్వామి ట్రస్ట్ ద్వారా దత్తత తీసుకొని మడకశిర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ధర్మస్థల పీఠాధిపతులు శ్రీ వీరేంద్ర హెగ్డే మడకశిర నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి విన్నవించారు. దీపావళి పండుగ పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ క్షేత్రం ధర్మస్థల శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో కుటుంబ సమేతంగా మంజునాథ స్వామి కి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ క్షేత్రం పీఠాధిపతులు వీరేంద్ర హెగ్డేని మర్యాద పూర్వకంగా మాజీ ఎమ్మెల్సీ మరియు కుటుంబ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న మడకశిర నియోజకవర్గాన్ని ధర్మస్థల ట్రస్ట్ కి దాత్తత తీసువాలని తెలియజేశారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో కర్ణాటక సంస్కృతి అధికంగా ఉన్నందున ప్రజలకు ట్రస్ట్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో చేసేవిధంగా తోడ్పడాలని పీఠాధిపతులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి విన్నవించారు..అందుకు వీరేంద్ర హెగ్డే సానుకూలంగా స్పందించి మడకశిర ప్రాంత అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు మాజీ ఎమ్మెల్సీ తెలిపారు.

## అధ్వానంగా రోడ్లు.. ప్రయాణికులకు పాట్లు

**రొళ్ల అక్టోబర్21 ప్రభాత వార్త:**



రోడ్లపై గుంతలు పడిన దృశ్యం

రహదారులు అధ్వానంగా మారా యి. అడుగడుగునా గుంతలు పడ్డాయి. ఈమార్గాల్లో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ప్రధానంగా రొళ్ల మండలం మల్లీనా మడుగు పంచాయతీ హెచ్‌టి హల్లి గ్రామంలో ప్రధాన రోడ్డు దారుణంగా తయారైంది.రోడ్డు పొడవునా పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. బస్సుల్లో, ఆటోల్లో ప్రయాణించాలంటే ప్రజలు నరకాన్ని చవిచూస్తున్నారు. మోటారు సైకిళ్లపై వెళ్లేవారు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు.వర్షం కురిసినప్పుడు ఆ గుంతల్లో వర్షపు నీరు చేరడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. రోడ్లు గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.ఆర్ అండ్ బీ అధికారులు గుంతలను కనీసం మట్టితోనైనా పూడ్చకపోవడంతో వర్షం కురిసినప్పుడల్లా ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు పూడ్చకపోవడం, మార్జిన్లు పెంచకపోవడవంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ప్రయాణించేవారు ఆవేదన చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమిప్రభుత్వ పాలకులు ప్రస్తుతానికిప్యాచ్వర్కులు చేపట్టయినా తమ ఇబ్బందులను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఉరవకొండలో దంచి కొట్టిన వర్షం..!

**-అల్పపీడనం ప్రభావంతో ఏకధాటిగా కురుస్తున్న వర్షం**
**-క్లాక్‌టవర్ కూడలిలో నీరు నిలబడి కొనసాగుతున్న ఇబ్బందులు**

**ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



వర్షం కారణంగా పట్టణ బైపాస్‌లో కెకె ఫిల్లింగ్ స్టేషన్‌వద్ద నిలిచిన వర్షపునీరు

ఉరవకొండ పట్టణంలో మంగళవారం వర్షం దంచి కొట్టింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉదయం 11.30 గంటల సమయంలో ఒక మోస్తారు వర్షం కురవగా మధ్యాన్నం 4.30 గంటల నుండి దాదాపు రెండు గంటలపాటు భారీ వర్షం కురిసింది. దీంతో తీవ్రమైన ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షం రాకతో లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. షరా మామూలే అన్న చందంగా ప్రధానంగా క్లాక్‌టవర్ కూడలిలో దాదాపు మోకాళ్లెత్తు నీరు చేరడంతో రోడ్డుపక్కన వ్యాపారాలు చేసుకునేవారు పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. శివరామిరెడ్డి కాలనీలో పలుచోట్ల, నూతన కొలిమి, రాయంపల్లి లేఅవుట్లలోని జగనన్న కాలనీల్లో మట్టిరోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలు అడుగుతీసి అడుగు వేయడానికి అవస్థలు పడాల్సి వచ్చింది. పట్టణ బైపాస్ కెకె ఫిల్లింగ్ స్టేషన్‌వద్ద జాతీయ రహదారికి పక్కన నీరు నిలిచిపోయి చిన్నపాటి చెరువును తలపిస్తోంది. కాగా రాత్రంతా తుంపర జల్లులు కొనసాగుతూనే ఉండటం విశేషం.

## జాయింట్ కలెక్టర్‌ని కలసిన మార్కెట్ యార్డ్‌చైర్మన్ పూల శివప్రసాద్..

**కొత్తచెరువు అక్టోబర్ 21 ప్రభాతవార్త**



జెసి మౌర్య భరద్వాజ్ కి సత్యసాయిబాబా చిత్రపటాన్ని అందజేస్తున్న మార్కెట్ యాడ్ చైర్మన్ పూల శివప్రసాద్ దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా ఇటీవల నూతన జాయింట్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మౌర్య భరద్వాజ్ ను ఆయన కార్యాలయంలో పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ భగవాన్ సత్య సాయిబాబా చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కొత్తచెరువు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు ,నియోజకవర్గంలో రైతులు తమ పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నిలువ ఉంచుకొనుట కు కోల్డ్ స్టోరేజ్ , ఏర్పాటు చేయాలి అలాగే గోదాం నిర్మాణం కోసం నిధులు కేటాయించి మార్కెట్ అభ్యున్నతకి తోడ్పాటు అందించాలని కోరారు ప్రభుత్వం ద్వారా ఎఫ్ పి ఓస్ పలు సబ్సిడీలు అందించేలా సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి జనసేన డౌన్ కన్వీనర్ సుబ్బారావు జనరల్ సెక్రటరీ కరుణాకర్ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం

**జిల్లా ఎస్పీ సత్యకుమార్**

**బత్తలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



సిబ్బందితో సమావేశమై మాట్లాడుతున్న ఎస్పీ సత్యకుమార్

వివిధ అంశాల పైన, నేరాలపైన ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు, వారికి అవగాహన కల్పించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సత్య కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం బత్తలపల్లి పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో వివిధ గదులను, లాకప్లను, సీసీ కెమెరాల పనితీరు, రికార్డుల గదులు, కంప్యూటర్ గది తదితర వాటిని పరిశీలించారు. ప్రజలతో ఫిర్యాదులు స్వీకరణ, కౌన్సిలింగ్ గదిని పరిశీలించారు. సిబ్బందితో సమావేశమై వివిధ అంశాలపైన వివరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగానే పోలీస్ స్టేషన్లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. స్టేషన్లో నమోదు అవుతున్న వివిధ నేరాలపైన విశదీకరించారు. మహిళల అదృశ్యం కేసులలోనూ. ప్రేమ పేరుతో వెళ్లిపోతున్న వాటిపైన ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఉగ్రవాదులు సమాచారం మేరకు విచారణ జరుగుతోందన్నారు. ఇది దేశవ్యాప్తంగా జరుగుతున్న విషయమేనన్నారు. బత్తలపల్లి కూడలిలో ట్రాఫిక్ పైన దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందుకు పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణంతో దొంగతనాలు జరుగుతున్న విషయమై ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వీటిపైన కూడా ప్రయాణీకులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రత్యేక ప్రాంతాల నుంచి దొంగలు వస్తుంటారని, వారిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు. కేబుల్ వైర్లు చోరీ తదితర వాటిని అరికడుతున్నట్లు తెలిపారు అంతకు ముందు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీలలో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్, ఆర్ పి ఎస్ఐ నాగ ప్రసన్న, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడే 6 మంది నిందితులు అరెస్ట్

**8.70 లక్షల విలువచేసే 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**

**మడకశిర టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త.**



ద్విచక్ర వాహనాల అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ఆరు మందిని అరెస్టు చూపుతున్న డిఎస్పి నరసింగరాజు

ఆంధ్ర,కర్ణాటక తదితర ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగతనలకు పాల్పడుతున్న 6 మంది నిందితులను అరెస్టు చేసి వారి నుండి 8.70 లక్షల విలువచేసే 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం మడకశిర పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప మాట్లాడుతూ: 1. సురేష్ రొద్దం మండలం2. నరేష్ రొద్దం మండలం3. సంజయ్ కుమార్ ఆమిదాలగొంది 4. మల్లేష్ ఆమిదాల గొంది 5.అనిల్ డి. అచ్చంపల్లి 6. వడ్డే కుమార్, అచ్చంపలి. పై పేర్కొన్న ముద్దాయిల్లో 1,2వ నిందితులు మంగళవారం ఉదయం మడకశిర మండలం కల్లుమరిక్రాస్ వద్ద 3 నుండి 6 వరకు గల ముద్దాయిలను ఆమిదాలగొంది గ్రామ సమీపంలో అరెస్టు చేసి నట్లు తెలిపారు. పై పేర్కొన్న నిందితులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా,ఆంధ్ర, కర్ణాటకలోని వివిధ ప్రాంతాలలో రద్దీగా ఉండే చోట్ల నిలిపి ఉన్న మోటార్ సైకిల్ స్కూటీలను దొంగలించి తీసుకొని పోయారు. ద్విచక్ర వాహనాలు పోయిన యజమానులు ఆయా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడంతో మడకశిర అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం రెండు బృందాలు ఏర్పాటు చేసి మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన వారి పట్టుకోవడానికి ప్రయత్నిస్తుండగా మంగళవారం కల్లుమరి క్రాస్ వద్ద సురేష్, నరేష్‌లు ద్విచక్ర వాహనంలోవస్తుండగా అనుమానం వచ్చి ద్విచక్ర వాహనం ఆపి తనిఖీ చేయగా అనుమానంవచ్చి వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా కొంత సమాచారం రావడం జరిగింది తెలిపారు. వారిపై కర్ణాటకలోని మధుగిరి పోలీస్స్టేషన్లోకూడా కేసులు ఉన్నట్టు బయటపడిందని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలో ని ఆమిదాల గొంది గ్రామం వద్ద సంజయ్ కుమార్ ను పై తెలిపిన ముద్దాయిల సమాచారం ఇవ్వడంతో 4 నుండి 6 వరకు గల ముద్దాయిలను సైతం అదుపులోకి తీసుకుని విచారణ చేయగా అక్కడ పొలం వద్ద దాచి ఉన్న పలు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారి నుండి 16 స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు అందులో 15 స్కూటీలు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సిటీలోని కోరమంగళలో దొంగలించినావిగా తెలిపారు. మిగిలిన 2 ద్విచక్ర వాహనాలు అనంతపురం జిల్లాకు చెందినవిగా తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కోర్టు హాజరు పరిచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ,సుబ్రహ్మణ్యం,ఎఎస్ఐ, ముత్యాలప్ప, హెడ్ కానిస్టేబుల్ రామిరెడ్డి, కానిస్టేబుల్ అవినాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపు ఓటమి సహజం- సర్పంచ్ నరసింహప్ప

**రొళ్ల అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

మండలంలోని ఎం.రాయపురంలో టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఎం రాయపురం జట్టు,ఆర్.వద్ర హట్టి జట్లు ఫైనల్ మ్యాచలో తలపడ్డాయి.ఎం.రాయపురం జట్టు విజయం సాధించి మొదటి బహుమతి సొంతం చేసుకోగా వద్ర హట్టి జట్టు ద్వితీయ బహుమతిని సొంతం చేసుకుంది. మొదటి జట్టుకు విన్నర్ ట్రోఫీతో పాటు రూ.15 వేలును, రన్నరగా నిలిచిన జట్టుకు రూ.8వేలు నగదును స్థానిక సర్పంచ్ నరసింహప్ప,జట్లకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రీడాల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన వారు నిరోత్సాహపడకుండా మళ్ళీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగరాజు,వార్డ్ మెంబర్ వజీర్ సాబ్ గ్రామ ప్రజలు తదితర క్రికెట్ బృందం పాల్గొన్నారు.

## బాలుడికి శస్త్రచికిత్స చేయించిన "సంస్కృతి సేవా సమితి" వైద్య శిబిరం

**మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు బాలుడిని పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు**

**తాడిమర్రి అక్టోబర్ 21(ప్రభాతవార్త)**



బాలుడిని పరామర్శిస్తున్న హరీష్ బాబు, తదితరులు

మండల పరిధిలో "సంస్కృతి సేవా సమితి" ఆధ్వర్యంలో గత నెల సెప్టెంబర్ 25న నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పిన్నదరి గ్రామానికి చెందిన సాకే విగ్నేష్ (3 సంవత్సరాలు) అనే బాలుడికి గుండె సంబంధిత అత్యవసర చికిత్స అవసరం ఉండటంతో, మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో తిరుపతి శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ కేర్ సెంటర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం బాలుడు విజయవంతంగా శస్త్రచికిత్స పొంది అనంతరం డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం పిన్నదరి గ్రామానికి వెళ్లి బాలుడి కుటుంబాన్ని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాబు ఆరోగ్యం క్షేమంగా ఉందని మంత్రి కి తెలియజేశారు. అనంతరం మంత్రి చరవాణి ద్వారా బాలుడి ఆరోగ్యం గురించి అతని తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామ్మోహన్,మాజీ సర్పంచ్ విశ్వనాథ్, అనుగుత్తి రమణ, కేశవ నారాయణ, కిరణ్ కుమార్, సదా శివ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విడపనకల్లు మండలంలో పర్యటించనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**-పాల్తూరు గ్రామంలో రూ.7.40 కోట్ల తాగునీటి పైప్‌లైన్ ప్రారంభోత్సవం**

**ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం ఉరవకొండ నియోజకవర్గం లోని విడపనకల్లు మండలంలో పర్యటించనున్నారు. పాల్తూరు గ్రామంలో 7.40 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మండలంలోని హావళిగి, కరకముక్కల, చీకలగుర్కి, ఉండబండ, విడపనకల్లు తదితర గ్రామాల్లో ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించే నూతన పైప్‌లైన్‌ను మంత్రి ప్రారంభిస్తారని సమాచార పౌర సంబంధాలశాఖ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## ఏడీఏ కార్యాలయం ముందు వైఎస్సార్‌సీపీ ఆందోళన

**-పప్పుశెనగ విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్**

**ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడుకు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రైతులు రబీ పంట కాలంలో సాగు చేసుకోవడానికిగాను ప్రభుత్వం పప్పుశెనగను పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందంటూ వైఎస్సార్‌సీపీ మంగళవారం పట్టణంలోని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు (ఏడీఏ) కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించింది. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు ఆందోళన నిర్వహించి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రబీ పంట కాలం ప్రారంభమై దాదాపు నెల రోజులు కావస్తుండగా ప్రభుత్వం పప్పుశెనగ ఇతరత్రా విత్తనాలను పంపిణీ చేయకుండా రబీ రైతులను అష్టకష్టాలు పెడుతోందన్నారు. గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితులు లేవని రైతులకు 40శాతం రాయితీతో పప్పుశెనగ పంపిణీ జరిగేదన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు కచ్చితంగా సరైన సమయానికే రైతులకు అవసరమైన పప్పుశెనగను రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేసిందన్నారు. అయితే నేడు రాష్ట్రంలోని కూటమిప్రభుత్వం కేవలం 25శాతంరాయితీతో పప్పుశెనగ ఇస్తామని చెప్పి ప్రకటించి చేతులు దులుపుకొంటోంది తప్ప పంపిణీను ప్రారంభించలేదని విమర్శించారు. అదును దాటిపోయిన తరువాత విత్తనం ఇచ్చినా ప్రయోజనం ఉండదని వెంటనే పప్పుశెనగ పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.బసవరాజు, జిల్లా అధ్యక్షుడు బి.యోగేంద్రరెడ్డి, పార్టీ పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొడికి గోవిందు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆమిద్యాల రాజేష్, వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షులు గందోడి మారేష్, నాయకులు చిన్న భీమా, కమ్మటి రామాంజినేయులు, శంకర్, సురేష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘటముతో ఊరేగింపు..

**కొత్తచెరువు అక్టోబర్ 21 ప్రభాతవార్త.**



దీపావళి పండగ పురస్కరించుకొని మండల కేంద్రంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం ను రకరకాల ఎలక్ట్రిక్ లైట్లు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు అనంతరం అంగరంగ వైభవంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేపట్టి అనంతరం పురోహితులు, పూజారి పెద్దన్న పూజలు నిర్వహించారు మంగళవారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో అమ్మవారికి ఘటము నూతన వస్త్రాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు అనంతరం గ్రామంలో ఉన్న భక్తాదు లు అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు మంగళవారం రాత్రి నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి కథ గ్రామ ప్రజలను ఆకట్టుకున్నది.

## చందన బ్రదర్స్ అధినేతకు... నిమ్మల ఘన నివాళులు

**గోరంట్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న నిమ్మల కిష్టప్ప

గోరంట్ల పట్టణం చౌడేశ్వరి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న చౌడేశ్వరిదేవి ఆలయం వద్ద చందన బ్రదర్స్ అధినేత చందన మోహన్ రావు సోమవారం శివైక్యం చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప ఆధ్వర్యంలో దేవాంగ కులస్తులు పెద్దఎత్తున అక్కడికి చేరుకొని చందన మోహన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ దేవాంగ కులంలో పుట్టి నేతన్నల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మరొకవైపు సిఎంఆర్, చందన బ్రదర్స్ షాపింగ్ మాల్స్ రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించి ఎంతోమందికి ఉపాధి కల్పించిన ఇలాంటి మహానుభావులు లేరు అన్న విషయం చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందని ఇలాంటివారు మళ్లీ జన్మించాలని బ్రతికి ఉన్నంతకాలం ఆలయాలకు విద్యాసంస్థలకు ఎనలేని సేవ చేస్తూ తనకు తోచిన విధంగా విరాళాలు అందజేసిన వ్యక్తి చందన మోహన్‌రావు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్. గోరంట్ల మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి. దేవాంగ పెద్దలు చిట్టా కిష్టప్ప. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఈశ్వరప్ప చౌడేశ్వరి కాలనీ దేవాంగ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న విగ్రహం పాక్షికంగా ధ్వంసం

రామగిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త


పాక్షికంగా దెబ్బతిన్న వడ్డె ఓబన్న విగ్రహం

మండలంలోని పేరూరు గ్రామంలో ఉన్న వడ్డె ఓబన్న విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. విగ్రహం ముక్కు, మొఖంపై పగలగొట్టేందుకు ప్రయత్నించారు. ముఖ బాగమంత పెచ్చులుగా లేచిపోయింది. ఉదయం దీనిని గమనించిన వడ్డెర కులస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికి కావాల్సిన స్వాతం త్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న, విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించడం మంచి పద్ధతి కాదన్నారు. వెంటనే దీనిపై స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత వద్దకు వెళ్లి ఆమెకు తెలిపారు. ఆమె వెంటనే స్పందించి డిఎస్పీ హేమంత్‌కుమార్‌కు ఫోన్ చేసి సంఘటనపై పూర్తిగా విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ సంఘటన స్థలానికి వెళ్లి ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించి నింధితులను గుర్తించేందుకు గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా పుటేజీను సేకరించారు. దీనిపై పూర్తి విచారణ చేసి దుండగులను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆటోను ఢీకొన్న బొలేరో : ఇద్దరికీ తీవ్ర గాయాలు

బత్తలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త


ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్ , నాగరాజు

అనంతపురం కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని కట్టకిందపల్లి వద్ద ఆటోను బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన రమేష్,బంధువు నాగరాజు( బళ్లారి జిల్లా) ఇరువురు బత్తలపల్లి నుండి డి. చెర్లోపల్లికి ఆటోలో వెళుతుండగా కట్టకిందపల్లి వద్ద యూటర్న్ తీసుకునే సమయంలో కదిరి నుండి బత్తలపల్లి వైపు వస్తున్న బొలోరో వాహనం ఢీకొనింది.ఈ ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు.కాళ్లు చేతులు విరగడమే కాక తలకు బలమైన గాయాలు అయ్యాయి.అదే సమయంలో బత్తలపల్లికి వస్తున్న డీ.చెర్లోపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు నారాయణస్వామి క్షతగాత్రులను బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తీసుకువచ్చారు.బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యతోపాటు క్రీడలలోనూ రాణించాలి

బత్తలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త


క్రీడా దుస్తులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని దాత తేజస్విని సూచించారు. మంగళవారం మండలం లోని మాల్యవంతం ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు చెన్న కృష్ణారెడ్డి కుమార్తె తేజస్విని విద్యార్థులకు రూ. 10వేల విలువచేసే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతాభివందనలు తెలియజేశారు. దాత తేజస్విని మాట్లాడుతూ విద్యలో క్రీడలు ఒక భాగమని, క్రీడా నైపుణ్యం సాధిస్తూనే విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు ఉద్బోధించారు.

## కన్నెపల్లి సచివాలయం ను తనిఖీ నిర్వహించిన ఎంపి డి ఓ ఉమాదేవి

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 21 ప్రభాతవార్త


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని కన్నెపల్లి గ్రామ సచివాల యంను.మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమా దేవి అకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరి శీలించి సచివాల యం పరిధిలో నిర్వహిస్తున్న వివిధ సర్వేలయొక్క రిపోర్టుల ను తెలుసుకొని సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించి సాధ్య మయినంత తొందరగా సర్వేలను పూర్తి చేయాలని సిబ్బందికి తెలియజేశారు.

## అమరుల ఆశయాల స్ఫూర్తితో పునరంకితమవుదాం

ధర్మవరంటౌన్,అక్టోబరు21 ప్రభాతవార్త




అమరవీరుల స్తూపం వద్ద సెల్యూట్ చేస్తున్న సీఐలు, ఎస్ఐ, సిబ్బంది

అమరుల ఆశయాల స్ఫూర్తితో పునరంకితమవుదామని వన్ టౌన్, టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్పలు పేర్కొన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలీస్టేషన్ ఎదుట ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి వారు సెల్యూట్ చేసి అనంతరం సిబ్బంది, విద్యార్థుల చేత అమరవీరుల స్థూపానికి పూలమాల వేయించారు. అనంతరం రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిరక్షణ, తీవ్రవాదులు, ఉగ్రవాదులు, మతచాందన వాదులు, అసాంఘిక శక్తుల నుంచి సామాన్య మానవులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారన్నారు. ప్రతి పోలీసు దేశానికి వెన్నెముకలాంటివాడన్నారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో సిబ్బంది. పలువురు రక్తదానం చేశారు.ఈకార్యక్రమంలో రక్తబందం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నావెంకటేశ్,సభ్యులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దుర్గంలో దోచుకొన్నోడికి దోచుకున్నంత

### దీపావళి ఆకాశాన్నంటిన టపాసుల ధరలు

### సామాన్య మధ్యతరగతి కుటుంబాల జేబులు గుల్ల

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త


కళ్యాణదుర్గంలో క్రాకర్స్ దుకాణాలు నిర్వహిస్తున్న దృశ్యం

చెడుపై మంచి సాధించిన విజయంగా పురాణాల్లో చెప్పినట్లు దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం ఆనవాయతీగా వస్తోంది.ఇదే అదనుగా ప్రజల బలహీనతను ఆసరాగా చేసుకుని కళ్యాణ దుర్గంలో వ్యాపారులు దోచుకున్నోడికి దోచుకున్నంత దీపావళిగా మార్చుకోవడం కనిపించింది. వివరాల్లోకెళితే ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రాలతో పాటు పట్టణ కేంద్రం కళ్యాణదుర్గంలోని కరణం చిక్కప్ప పాఠశాల ఆవరణంలో 17 దుకాణాలు మిగిలిన గ్రామాలలో వ్యాపారులకు అధికారులు క్రాకర్స్ దుకాణాల ఏర్పాటుకు లైసెన్సులు జారీ చేశారు మొదటినుంచి చెప్పినట్లుగానే అన్ని జాగ్రత్తలు పాటించాలని అధిక ధరలకు విక్రయించకూడదని నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని చెప్పిన ప్రకటనలు అమలుకు నోచుకోలేదని ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి ఎప్పుడు కూడా పట్టణంలో క్రాకర్స్ వ్యాపారుల దుకాణాలు ఐదు అంగళ్ళు ఉండేవని ఈసారి మాత్రం 17 దుకాణాలు ఏర్పాటు చేయడం చూస్తుంటే అందులో మంచి లాభాలు ఉన్నాయన్నది వాస్తవం గా కనిపిస్తోందని దాంతోనే ప్రతి ఒక్కరూ దుకాణం ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు అంతో ఇంతో పలుకుబడి ఉన్న వారితో పాటు పలువురు జర్నలిస్టు కుటుంబాలు కూడా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది అంతా బాగానే ఉన్నప్పటికీ సరసమైన ధరలకు ప్రజలకు దీపావళి క్రాకర్స్ విక్రయించడంలో ముందుకు రాకపోవడం చూస్తుంటే వాళ్లకు మనకు తేడా ఏముందని వ్యాపారుల అవతారం ఎత్తిన జర్నలిస్టు కుటుంబాలను ఉద్దేశించి పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో సామాన్య మధ్యతరగతి కుటుంబాల ప్రజల జేబులు గుల్ల అయ్యాయి దుకాణాల ఏర్పాటులో ఒక్కో షెడ్డు నిర్వహణకు క్రాకర్స్ వ్యాపారస్తుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసినట్లు ఆ భారం మొత్తం ప్రజల పైనే పడినట్లు తెలుస్తోంది రెండు దుకాణాల మధ్య పది అడుగుల దూరం ఖాళీ ప్రదేశం ఉండాల్సింది పోయి దగ్గర దగ్గర గా వేశారని అదృష్టవశాత్తు ఎలాంటి సంఘటన చోటు చేసుకోకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు అధిక ధరల కారణంగా నిరుపేద కుటుంబాలు టపాసులు ధరలు అందనంత ఎత్తులో ఉండటంతో కొనలేకపోయారని వారు దీపావళి సంబరాలకు దూరంగా ఉన్నారని ఇలా కాకుండా పేద కుటుంబాలు దీపావళి జరుపుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టి ఇక ముందైనా అందుబాటు ధరలను అమలు చేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## లోకల్ హాలిడేతో తెరలేపిన వివాదం

### ఏకవచనంతో ఎంఈవో తిట్టాడని ఓ ఉపాధ్యాయురాలు ఆవేదన

గుమ్మఘట్ట అక్టోబర్ 21 ప్రభాతవార్త


Request Letter for Local Holiday
75 Veerapuram [illegible]
To,
The M.E.O,
Mandal Resource centre,
Gummagatta.
Respected sir,
On the occasion of Diwali festival MPP school 75-Veerapuram Thanda avail Local Holiday on 21-10-2025 by the Request of parents and SMC members. Hence kindly permit to avail local holiday. This is the second local holiday we avail.
Thanking you sir.
yours faithfully

వాట్సాప్ ద్వారా లోకల్ హాలిడే లెటర్ పంపిన హెచ్ ఎం

లోకల్ హాలిడే విషయం పై ఓ వివాదం తెరపైకి వచ్చింది మండల పరిధిలోని 75వీరాపురం తాండా స్కూల్ లో ఉపాధ్యాయురాలు ఎంఈవో పై వివాదం వచ్చింది ఓ ఉపాధ్యాయురాలు తెలిపిన వివరాల మేరకు... 75 వీరాపురం తాండా స్కూల్ నందు మంగళవారం దీపావళి పండుగ సందర్భంగా లోకల్ హాలిడే ఉండగా ఈ విషయం హెడ్ మాస్టర్ నాకు తెలియజేయ లేదు స్టాప్ రికార్డులలో కూడా తెలుపలేదు అయితే ప్రతి రోజు వచ్చినట్లుగా మంగళవారం కూడా ఉదయం విధులకు చేరి రావాల్సి వచ్చింది స్కూల్ తాళం వేసి ఉంచగా ఉపాధ్యాయురాలు ఎంఈవో కు పోన్ ద్వారా సమాచారం ఇచ్చారు అప్పుడు ఆ ఉపాధ్యాయురాలుకి వాట్సాప్ ద్వారా లోకల్ హాలిడే రిక్వెస్ట్ లెటర్ ఉదయం 9;32 గంటలకు హెడ్ మాస్టర్ పంపారు ఎంఈవో స్కూల్ దగ్గర కు చేరుకొని ఉపాధ్యాయురాలుని ఏకవచనంతో పాటు నువ్వేమైనా స్పెషలా? టెంకాయ కొట్టి నీకు చెప్పాలా?? నీకు తెలుసుకోవాలని లేదా??అంటూ బిగ్గరగా అరుస్తూ ఉపాధ్యాయురాలు పై విరుచుకుపడ్డాడు అక్కడ ఉన్న వారు ఎందుకు ఒక స్త్రీ ని ఈవిధంగా మాట్లాడటం సార్ అంటూ నిదానంగా సర్ది చెప్పి ఆయన్ని నెమ్మదిగా మాట్లాడమని చెప్పడంతో సర్దిమనిగారు ఓ ఉపాధ్యాయురాలు పై ఈ విధంగా విరుచుకుపడడం తగదని బాధితురాలు కన్నీరు కార్చారు విషయం పై ఎంఈవో సోమశేఖర్ తో ప్రభాత వార్త వాకబు చేయగా నీకు టెంకాయ కొట్టి చెప్పాలా అని మాట్లాడినది వాస్తవమే స్కూల్ స్టాఫ్ రికార్డులలో కూడా తెలుపలేదు పునరావృతం కాకుండా చూసుకుంటాం అని తెలిపారు ఈ విషయం పై డిఈవో ప్రసాద్ బాబు ను వివరణ కోరగా జరిగిన విషయాన్ని వ్రాత పూర్వకంగా నాకు సమర్పించమని ఓ ఉపాధ్యాయురాలు ను అడిగాను ఇచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ విషయం పై ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

### -దీక్షలను ప్రారంభించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప


దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న నల్లప్ప

గుంతకల్లు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. కార్పోరేట్ సెలూన్ల కారణంగా వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న ఎంతోమంది యువకులు తమ ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. గత 45 రోజులుగా వివిధ రూపాలలో ఉద్యమాలు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. సాంప్రదాయ క్షవరవృత్తిని కాపాడడానికి ప్రజాసంఘాల నాయకులు కలిసి రావాలన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ చూపి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పోరేట్ సెలూన్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు దేవేంద్రప్ప, నాయిబ్రాహ్మణ సేవా సంఘం గుత్తినాయకులు రంగస్వామి, శ్రీనివాసులు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, అధ్యక్ష, కార్యదర్సులు సూరి, బెళగంటి లక్ష్మినారాయణ, నాయకులు వాసు, శంకర్, మధు, అంజి, బాల, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**బత్తలపల్లి, అక్టోబర్ 21ప్రభాతవార్త** : అనంతపురం కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని బత్తలపల్లి సమీపాన టోల్ ప్లాజా వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.గార్లదిన్నె మండలం పాత కల్లూరుకు చెందిన ఓబన్న (60) సోమవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.గత నెల పదవ తేదీన మృతుడు బత్తలపల్లి సమీపంలోని టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. నెల రోజులుగా అనంతపురం గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని కుమారుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## కరెంటు ఉంటేనే పెట్రోల్ పోస్తున్నారు..చర్యలు తీసుకోండి

### -వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త


పెట్రోల్ పంపువద్ద పెట్రోల్ కోసం వేచివున్న ద్విచక్రవాహన చోదకులు

విడవనకల్లు మండలం మాళాపురం గ్రామంవద్ద అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిపైగల పెట్రోల్ పంపులో కరెంటు ఉంటేనే వాహనాలకు పెట్రోల్ పోస్తున్నారని దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని సంబంధితశాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టి నిరంతరాయంగా సేవలు కొనసాగానే చూడాలని సీపీఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎం.బి.చెన న్నరాయుడు మంగళవారం డిమాండ్ చేశారు. పెట్రోల్ పంపులో కనీసం జనరేటర్ సౌకర్యం కూడా లేకపోవడంతో కరెంటు లేని సమయంలో పెట్రోల్ కోసం వచ్చిన వాహదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. పెట్రోల్ పంపులకు అనుమతులిస్తున్న ప్రభుత్వం నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంలేదని వాపోయారు. విడపనకల్లు మండలంలో 3 పెట్రోల్ పంపులు ఉంటే ఇప్పుడు కేవలం ఒకే ఒక్క పెట్రోల్ బంకు నడుస్తోందన్నారు. పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయించుకోవడానికి వచ్చిన కరెంటులేని కారణంగా అనేక కార్లు, ద్విచక్రవాహనదారులు అష్టకష్టాలు పడాల్సి వచ్చిందని అధికారులు ఇప్పటికైనా స్పందించాలని కోరారు.

## కన్నుల పండువగా దీపావళి పర్వదిన వేడుకలు

### -ఇంటింటా భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి పుజలు

### -బాణాసంచా పేల్చి చిన్నా, పెద్దల ఆనందోత్సవాలు

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఉరవకొండ ప్రాంతంలో సోమ, మంగళవారాల్లో దిపావళి పండగ సంబరాలు కన్నుల పండువగా కొనసాగాయి. గృహాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో మహాలక్ష్మి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంతో ఓర్పు, నేర్పులతో లక్ష్మీదేవి అమ్మవారి విగ్రహాలను అలంకరించి అమ్మవారికి పూజలను సాగించారు. కొత్త కరెన్సీ నోట్లను అమ్మవారి ఎదుట నివేదించి తమ వ్యాపార పద్దుల పుస్తకాలను పూజకు ఉంచి తమ ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటూ పూజలు సాగించి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. పట్టణంలోని రామలింగచౌడేశ్వరీ, సుంకలమ్మ, కన్యకాపరమేశ్వరీ, ఉరగాద్రి చౌడేశ్వరి, దుర్గాభవాణి, ఈశ్వరమ్మ, జగదీశ్వరమ్మ బూదగవి మారెమ్మ, వెలిగొండ భగళాముఖి అమ్మవారి ఆలయాలతోపాటు మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగగా వందలాది మంది భక్తులు అమ్మవార్ల దివ్వమంగళ స్వరూపాన్ని దర్శించుకొని మంత్రముగ్ధులయ్యారు.

## నేత్రపర్వంగా సత్య సాయిబాబా దివ్య రథోత్సవం

### -ఉరవకొండలో ఘనంగా అవతార ప్రకటన దినోత్సవ వేడుకలు

### -బాబా ధ్యానం చేసిన రాతి గుండుకు అష్టోత్తర పూజలు, అభిషేకాలు

### -సేవా సమితి ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నదానం

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఉరవకొండలో సత్యసాయిబాబా దివ్య రథోత్సవం కొనసాగుతున్న దృశ్యం

ప్రపంచ దేశాలకు ప్రేమ తత్వాలను చాటుతూ, కలియుగ దైవంగా కొలువబడిన సత్యసాయిబాబా దివ్య రథోత్సవం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ చతుర్ధశి సోమవారం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. 1976 నుండి నిర్వహిస్తున్న తరహాలోనే అవతారప్రకటన దినోత్సవాన్ని పురస్కరించుకొని రథోత్సవం కార్యక్రమం ఉరవకొండ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరుగగా పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. తెల్లవారుజాము నుండి శిలా మందిరంలో బాల సత్య సాయిబాబా విగ్రహానికి అష్టోత్తర పూజలు, అర్చనలు కొనసాగాయి. భగవాన్ బాలసత్యసాయి శిలామందిరంవద్ద నుండి బంగారు అశ్వవాహనాన్ని ప్రత్యేక అలంకరించి సత్యసాయి చిత్రపటం, బాల సాయిబాబా ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి బాజా భజంత్రీల నడమ వేద మంత్రోశ్చరణలు, సాయి భక్తుల భజనలతో రథోత్సవం పట్టణ ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అనంతరం మధ్యాన్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. సాయంత్రం ఆధ్యాత్మిక ఉపన్యాసం, భజన, మహామంగళ హారతి కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు డా॥రామచంద్రమూర్తి, అనంతపురం సమితి కన్వీనర్ నరసింహప్ప, పెరువళ్లికు చెందినపారా జయవర్ధన్, స్థానిక, వివిధ ప్రాంతాలకు చెందిన సమితి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

### -సుంకాల పెంపును వ్యతిరేకించిన వ్యవసాయ కార్మిక సంఘం

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త


ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల పెంపును వ్యతిరేస్తూ సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం దిపావళి పండుగ రోజున సోమవారం నరకాసుర వధ పేరుతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక క్లాక్ టవర్ కూడలిలో దిష్టిబొమ్మను దగ్ధం చేసి ట్రంప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ వ్యవసాయ రంగం, పాడి ఎగుమతి చేసే ఉత్పత్తులపై ఇదివరకు 11శాతం ఉన్న సుంకాన్ని ట్రంప్ 50శాతానికి పెంచడంవల్ల వ్యవసాయ రంగం దివాలాతీసి వ్యవసాయ కార్మికులు పనిదినాలు కోల్పోయి నష్టపోతారన్నారు. భారతదేశంపై కక్షకట్టి వ్యవహరిస్తున్న ట్రంప్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కనీసం ప్రశ్నించడం లేదన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి పేరుతో బలవంతపు భూసేకరణ చేపట్టి రెండు, మూడు పంటలు పండే వ్యవసాయ భూములను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెడుతోందన్నారు. బలవంతపు భూసేకరణ ఆపి 2013 నాటి చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు 10 లక్షల రూపాయల చొప్పున అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దప్ప, శీనప్ప, మురళీ, రామాంజినేయులు నాయక్, వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

### -అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

### -హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ జనార్ధన్

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రం సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో హిందూపురం సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్రలు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మంగళవారం రాత్రి పాఠశాలలో విద్యార్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని మరువరాదన్నారు. విద్యపై మనసును కేంద్రీకరించాలన్నారు. దురలవాట్లకు లోను కారాదన్నారు. నేరాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాన్ని విద్యార్థులకు వివరించారు. సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు వ్యక్తిగత భద్రత ప్రాధాన్యతను వివరించారు. సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద సంఘటనలు చూసినా, విన్న వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని సిఐ, ఎస్ఐలు విద్యార్థులకు సూచించారు.

## ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

### -రూ.34,300 స్వాధీనం

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలోని బయన్నపల్లిలో మంగళవారం రాత్రి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఏడు మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు లేపాక్షి ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పేకాటస్థావరంపై దాడులు నిర్వహించి ఏడు మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 34,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ తెలిపారు.

## గుత్తిలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు

గుత్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త


నివాళులర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ రామారావు, ఎస్ఐ సురేష్‌బాబుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న అమర వీరజవాన్ వడ్డే ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ రామారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పోలీసులు, దేశ భద్రతకై సరిహద్దుల్లో జవాన్లు అహర్నిశలు విధి నిర్వహణలో ఉంటారన్నారు. దేశ భద్రత, శాంతిభద్రతల పర్యవేక్షణకు తమ కుటుంబాలను సైతం మరచి తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తారన్నారు. వారి సేవలు, వారు చేసిన త్యాగాలు, చిరస్మరనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు నాగమాణిక్యం, రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ పెట్రోల్ విక్రయంపై ఫిర్యాదు

గుత్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త


విచారణ చేస్తున్న ఎస్ఐ సురేష్

గుత్తి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న ఓ పెట్రోల్ బంకులో పెట్రోల్ కల్తీ చేసి విక్రయిస్తున్నారని మంగళవారం చంద్రశేఖర్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గుంతకల్లు రోడ్డులో పిండిమిషన్ నిర్వహిస్తున్న అతడు ఓ బాటిల్‌లో పెట్రోల్‌ను సదరు బంకులో కొనుగోలుచేశాడు. అయితే పెట్రోల్‌లో నీరుకలిసిందని సిబ్బందితో వాగ్వివాదానికిదిగాడు. బాటిల్లో ముందే నీరు ఉందని సిబ్బంది వాదించారు. చివరకు అతడు పోలీసులను ఆశ్రయించాడు. ఎస్ఐసురేష్‌బాబు బంకు వద్ద విచారణ నిర్వహించారు. ఈ కేసు తమ పరిధిలోది కాదని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. తదుపరి రెవెన్యూ అధికారులు పెట్రోల్ బంకులో పెట్రోల్ శ్యాంపిల్ తీసుకొని నాణ్యత అంశంపై ప్రయోగశాలకు పంపారు. ఈ సంఘటన పట్టణంలో చర్చకు తావిచ్చింది.

## పారిశ్రామికవాడలో స్వచ్ఛ ఆంధ్ర

గుత్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త


పారిశ్రామికవాడను శుభ్రం చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని పారిశ్రామికవాడలో మంగళవారం ఏపిఐఐసి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిబిలతో పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం రోడ్లను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ నాగకుమార్, మేనేజర్ మల్లికార్జున, జూనియర్ మేనేజర్ శివమోహన్ కృష్ణ, సాయిసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సహాల మధ్య దీపావళి

రామగిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దీపావళి పండుగ పర్వదినాన్ని మండలంలో ఆనందోత్సవాల మధ్య సోమవారం ఘనంగా జరుపుకున్నారు. వ్యాపారులు, మరికొందరు లక్ష్మిపూజను కొందరు ఘనంగా జరుపుకున్నారు. వ్యాపారులు, మరికొందరు లక్ష్మిపూజను కొందరు ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగ అంటేనే పిల్లలకు ఆనందమన్నారు. టపాసులు కాల్చుతూ పిల్లలు ఆనందం పడ్డారు. కాగా టపాసులు కొనుగోలు చేయడానికి ధరలు విపరీతంగా ఉండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## తుమ్మల మారెమ్మ పూజలో పాల్గొన్న తహాశీల్దారు

గుడిబండ అక్టోబర్ 21 ప్రభాతవార్త


పూజలో పాల్గొన్న తహాశీల్దారు

మండల కేంద్రంలో వెలసిన శ్రీ తుమ్మల మారమ్మ దేవి కి దీపావళి పండుగ సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ శ్రీధర్ అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.తదనంతరం ఆలయ అర్చకులు తహాశీల్దార్ శ్రీధర్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం అందించి ఆలయ కమిటీ తరుపున శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

